# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణిలో 184 దరఖాస్తులు స్వీకరణ
- అధికారులకు అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదేశాలు

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 25**

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.



సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుంచి డీఆర్వో చంద్రావతితో కలిసి అదనపు కలెక్టర్ మొత్తం 184 దరఖాస్తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి తమ సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతో ప్రజావాణికి వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందన్నారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును వెంటనే పరిశీలించి పరిష్కరించాలని, దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా చూడాలని అధికారులకు సూచించారు.



అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల విషయంలో తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని పేర్కొన్నారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్‌లైన్‌లో వెంట వెంటనే నమోదు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారం -- ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కార్యక్రమం

- ప్రజా ప్రభుత్వం -- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 25**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయిలో ప్రజా ప్రభుత్వం కార్యక్రమం మరియు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం (25-మే-2026) మూడు చింతలపల్లి మున్సిపాలిటీ, ఆలియాబాద్ మున్సిపాలిటీ మరియు ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలో కిషోర్ బాల బాలికలకు పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.



ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్లు మాట్లాడుతూ, కిషోర్ బాల బాలికలకు పోషక విలువలతో కూడిన ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలి మరియు మెడికల్ హెల్త్ చెకప్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సమతుల ఆహారం అవసరం, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై తల్లిదండ్రులు మరియు పిల్లలకు వివరించారు. అలాగే నిర్వహించిన కుకింగ్ కాంపిటీషన్‌లో తండ్రులు ఉత్సాహంగా పాల్గొని ఆరోగ్యకరమైన వంటకాల తయారీలో తమ ప్రతిభను ప్రదర్శించారు.



ఈ అవగాహన సదస్సును ఉద్దేశించి జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు బాల బాలికలకు ప్రభుత్వం అందిస్తున్న గుడ్లు, పాలు, బాలామృతం మరియు ఇతర పౌష్టికాహార పదార్థాల వినియోగం, వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.

అనంతరం మున్సిపల్ వైద్య సిబ్బంది పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించారు. ఈ కార్యక్రమం ద్వారా పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ మరియు పరిశుభ్రతపై సమాజంలో మంచి అవగాహన ఏర్పడినట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మెడికల్ ఆఫీసర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు,

# కోర్టు స్టేను లెక్కచేయని భూబకాసురులు..!

- జేసీబీతో దూసుకొచ్చి బాధితుడిపై రౌడీమూకల దాడిలి
- నాగారంలో రెచ్చిపోయిన కబ్జాదారులు.. రాచకొండ సీపీకి బాధితుల ఆవేదన

**మన మగతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం మే 25:**

న్యాయస్థానాల ఉత్తర్వులకు విలువ లేకుండా పోతోంది. కోర్టు స్టే ఆర్డర్ అమల్లో ఉన్నప్పటికీ.. కొందరు వ్యక్తులు కాసుల కక్కుర్తితో, రౌడీల అండతో భూకబ్జాకు తెగబడ్డారు. ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని ఐదో డివిజన్ నాగారం రాంపల్లిలో సర్వే నంబర్ 406 భూమిపై మరోసారి వివాదం రాజుకుంది. కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ దౌర్జన్యంగా భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అడ్డుకున్న తమపై దాడికి పాల్పడ్డారంటూ ఒక బాధిత కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది.

**2016 నుంచే వివాదం..**

బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. నాగారం రాంపల్లి పరిధిలోని సర్వే నంబర్ 406 లో ఉన్న స్థలాన్ని తాము 2016లో ఆండాలు అనే వ్యక్తి వద్ద నుంచి చట్టబద్ధంగా కొనుగోలు చేశారు. అయితే కొంతకాలం తర్వాత కొందరు గుర్తుతెలియని వ్యక్తులు రంగంలోకి దిగి.. "ఇది మా భూమి" అంటూ దౌర్జన్యానికి దిగారు. బాధితులను భయభ్రాంతులకు గురి చేస్తూ బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో తాము న్యాయం కోసం కోర్టును ఆశ్రయించగా, సదరు స్థలంలో యథాతథ స్థితిని కొనసాగించాలని (స్టే ఆర్డర్) కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.



**టెంట్ వేసి.. జేసీబీలతో లెవెలింగ్!**

కోర్టు స్టే ఉన్నప్పటికీ వివాదాస్పద వ్యక్తులు తరచూ రౌడీషీటర్లను వెంట తీసుకొచ్చి స్థలాన్ని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని బాధితులు వాపోయారు. ఈ క్రమంలోనే సోమవారం నాడు కబ్జాదారులు ఏకంగా అక్కడ టెంట్ ఏర్పాటు చేసి, జేసీబీ యంత్రాలతో భూమిని లెవెలింగ్ చేయడం ప్రారంభించారు.

**మొబైల్ లాక్కొని.. 20 మందితో దాడి**



కళ్లముందే భూమిని చదును చేస్తుండటంతో అడ్డుకునేందుకు వెళ్లిన బాధితురాలి భర్తపై కబ్జాదారులు అమానుషంగా ప్రవర్తించారు. అక్కడ పొంచి ఉన్న సుమారు 20 మంది రౌడీలు ఒక్కసారిగా ఆయనపై విరుచుకుపడ్డారు. ఎవరికీ సమాచారం అందించకుండా ఉండేందుకు ఆయన చేతిలోని మొబైల్ ఫోన్ లాక్కొని తీవ్రంగా కొట్టారు. అనంతరం అక్కడి నుంచి దౌర్జన్యంగా నెట్టివేసి భూమిని ఆక్రమించుకునే ప్రయత్నం చేశారు.

**సీపీ గారే న్యాయం చేయాలి..**

కోర్టు ఆదేశాలు ఉన్నా వాటిని తుంగలో తొక్కుతూ.. రౌడీయిజంతో భూమిలోకి చొరబడుతున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు రాచకొండ పోలీస్ కమిషనర్‌ను (సీపీ) వేడుకుంటున్నారు. కబ్జాదారుల నుంచి తమ కుటుంబానికి ప్రాణ రక్షణ కల్పించి, తమ భూమిని తమకు దక్కేలా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# గీతం కె.ఎస్.పి.పి.కి తెలంగాణ పోలీసు అకాడమీ ఘన సత్కారం.

**సంగారెడ్డి, మే 25,మన మహతి న్యూస్ :**



రాజా బహదూర్ వెంకట రామ రెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో గీతం దీమెడీ తో బె యూనివర్సిటీ కు చెందిన కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కె.ఎస్.పి.పి.)ని ఘనంగా సత్కరించారు. వృత్తిపరమైన శిక్షణ, ప్రజా సేవ రంగాలలో 40 ఏళ్ల విశిష్ట సేవలను గుర్తిస్తూ ఈ సత్కారం అందజేశారు.తెలంగాణ పోలీసు అకాడమీ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ స్మారక చిహ్నాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో పోలీసున అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట ,పూర్వ సంచాలకుడు ఫోన్ .ఆంజనేయ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అకాడమీ తమ విద్యాపరమైన భాగస్వామ్యాలను గుర్తిస్తూ యునైసెఫ్ , ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ హైదరాబాద్ , జవహర్లల్ నెహ్రు టెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ , తెలంగాణ రాష్ట్ర అటవీ అకాడమీ వంటి పలు సంస్థలను కూడా సత్కరించింది.సుపరిపాలన, విధాన విద్య, పరిశోధన, నాయకత్వ అభివృద్ధి, సామర్థ్య నిర్మాణం వంటి అంశాలలో విద్యా సంస్థలు మరియు ప్రజా సేవా సంస్థల మధ్య పెరుగుతున్న సమన్వయానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది. సమాజ, సంస్థాగత పురోగతికి దోహదపడే భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేయడంలో కె.ఎస్.పి.పి. తన నిబద్ధతను కొనసాగిస్తోందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# రోహిణి కార్తె ప్రత్యేక పూజలు..

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ఉట్కూరు.**



మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో వెలిసిన శ్రీ వ్యాస రాయల మహర్షిచే ప్రతిష్టించిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో రోహిణి కార్తెను పురస్కరించుకొని సోమవారం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మహేష్ గౌడ్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ జ్యోతిష్య శాస్త్రం ప్రకారం గ్రహాల రాజుగా పరిగణించే సూర్య భగవానుడు ప్రతి సంవత్సరం మే 25న సూర్యుడు రోహిణి నక్షత్రంలో ప్రవేశించే సమయాన్ని రోహిణి కార్తె అని పిలుస్తామని ఈ కార్తె జూన్ 8 వరకు కొనసాగుతుందని ఈ సమయంలో సూర్యకిరణాలు నిటారుగా పడటం వల్ల ఉష్ణోగ్రతలు భారీగా పెరిగితాయని ప్రజలు చాలా జాగ్రత్త వహించాలని తెలిపారు.ప్రజలకు వేసవి తాపాన్ని తగ్గించేందుకు ముందుగానే వర్షాలు కురిపించి వాతావరణాన్ని చల్లబరిచి ప్రజల కష్టాలను స్వామివారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింహ చారి జోషి,గుడిసె శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# భానుని ప్రతాపానికి గురై వడదెబ్బకు పాల్వంచ లో వ్యక్తి మృతి





**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**

పాల్వంచ గట్టాయిగూడెం కు చెందిన చందనబోయిన మల్లయ్య వడదెబ్బకు గురై తీవ్ర అస్వస్థతతో మృతి చెందడం విషాదకరం. ఆదివారం మధ్యాహ్నం సమయంలో కిరాణా దుకాణానికి వెళ్లి వస్తుండగా అకస్మాత్తుగా కళ్ళు తిరిగి పడిపోవడంతో వడదెబ్బకు గురై మరణించినట్లు తెలిసింది.

ఈ విషయం తెలుసుకున్న వెంటనే 38 వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ మల్లయ్య నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులర్పించారు. చందనబోయిన మల్లయ్య కి ముగ్గురు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు.కుటుంబం తీవ్ర విషాదంలో ఉండగా ప్రభుత్వం వారిని అన్నివిధాలా ఆదుకోవాలని,వడదెబ్బ కారణంగా మరణించిన వారికి ప్రభుత్వం అందించే అన్ని బెనిఫిట్స్ ఈ కుటుంబానికి అందేలా చూడాలని కార్పొరేటర్ బత్తుల మధుచంద్ అధికారులతో మాట్లాడారు.అలాగే తన వంతు సహాయంగా కుటుంబ సభ్యులకు రూ.5,000 ఆర్థిక సహాయం అందజేసి ధైర్యం చెప్పి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వెంట తుంగపాటి లక్ష్మీనారాయణ, ఎర్రగడ్డ శ్రీనివాసరావు, ధనుష్ యాదవ్, నిర్మల్,గిరి,వెంకన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

# హరితపురి -- విజయపురి కాలనీల కనెక్టివిటీ వంతెన పనులు త్వరగా పూర్తి చేయాలి

## కాంగ్రెస్ నాయకులు డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 25**



ఈరోజు నాగారం డివిజన్ పరిధిలోని హరితపురి కాలనీ మరియు విజయపురి కాలనీ మధ్య ఉన్న కనెక్టివిటీ బ్రిడ్జి గత సంవత్సరం 2025 ఆగస్టు నెలలో వచ్చిన వరదల కారణంగా కూలిపోయిన విషయం తెలిసిందే. దీంతో గత తొమ్మిది నుండి పది నెలలుగా రెండు కాలనీల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఈ సమస్యను తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి, యువ నాయకులు కాకుంట్ల జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వత్ రెడ్డి కలిసి ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డిని కలిసి వంతెన నిర్మాణ పనులను అత్యవసర ప్రాతిపదికన చేపట్టి త్వరగా పూర్తి చేయాలని వినతి పత్రం సమర్పించారు.

అలాగే రాంపల్లి డబుల్ బెడ్ రూమ్స్‌లో నెలకొన్న సమస్యలపై కూడా డిప్యూటీ కమిషనర్‌కు ప్రత్యేక వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాంపల్లి డబుల్ బెడ్ రూమ్ నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ లెక్కను తేల్చాలి: అనిల్ కుమార్ యాదవ్



**శేర్లింగంపల్లి మన మహాతి న్యూస్ మే 25**

రాహుల్ గాంధీ పార్లమెంట్ లో చేసిన ప్రసంగం అనంతరం దేశంలో ఆలస్యంగానైనా జనాభా లెక్కల సేకరణ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎన్నుమారేటర్ సిబ్బందికి పూర్తి స్థాయిలో సహకరించి వివరాలను అందించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్. పట్టికలో బీసీ సామాజికవర్గం వివరాలు సేకరించకపోవడంతో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

దేశంలో బీసి కులాల లెక్కలు జనాభా లెక్కలతో పాటు సేకరించి బీసీ రిజర్వేషన్ అమలు కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఏర్పాటు చేసి దేశానికే దిక్సూచిగా మారిందని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టితే కాంగ్రెస్ పార్టీ తో పాటు కూటమిలో ఉన్న పార్టీలన్నీ మద్దతిస్తాం అని ప్రకటించిన విషయం గుర్తు చేసారు. నేడు చేపడుతున్న జనాభా లెక్కలు కేవలం కంటితుడుపు చర్యలే కానీ చిత్తశుద్ధి లేదని విమర్శించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బీసీ జనాభా గణన చేసి కులాల వారీగా రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పారు.

# తంగిళ్ళ బీడు ప్రజా (కామన్ సైట్) ప్రజా ప్రాపర్టీ లో అక్రమ గుడి నిర్మాణం పై - మరో మారు కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన

**•ప్రతిపక్ష - ప్రజాపక్ష - సామాజిక వేత - మెహర్ బాబా వాసం!**

మన మహతిప్రతినిధి:భ్రమరాంబ
విజయవాడ న్యూస్,మే.26

తిరువూరు నగర పంచాయతీ తంగేళ్ల బీడులు గత ప్రభుత్వాలు ఆ ఏరియా ప్రజలకు ఇచ్చిన ప్రజా ప్రాపర్టీలో (కామన్ సైట్) ఓటమి ముసుకుతో కబ్జా చేసి అక్రమంగా గుడి కడుతున్న తిరువూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు.

తాసిల్దార్ కు ఫిర్యాదు చేస్తే నగర పంచాయతీ కమిషనర్ కు సిఫార్ చేసిన అధికారి ఆక్రమ కట్టడంపై తప్పుడు నివేదిక ఇచ్చిన నగర పంచాయతీ కమిషనర్ అనగా అక్కడ అసలు ఏ కట్టడాలు జరగడం లేదని తప్పుడు నివేదిక ఇచ్చిన అధికారి.

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ తిరువూరు వచ్చిన నేపథ్యంలో అక్రమ గుడి నిర్మాణంపై మరియు ఆ అక్రమ గుడి కట్టడంపై తప్పుడు నివేదిక ఇచ్చిన నగర పంచాయతీ కమిషనర్ పై ఫిర్యాదు చేసిన ప్రతిపక్ష,ప్రజాపక్ష,సామాజిక



వేత,మెహర్ బాబా.

ఆ ఫిర్యాదును వెంటనే తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారికి సిఫర్స్ చేసి
ఈ విషయాన్ని పరిష్కరించమన్న కలెక్టర్ వారు.

ఈ సమస్యపై కనీసం స్పందించని రెవెన్యూ డివిజనల్ అధికారి స్పందించకపోగా నిరాహార దీక్ష చేస్తాను అని స్టేట్మెంట్ ఇవ్వగా భయభ్రాంతులకు గురి చేస్తున్న రెవెన్యూ అధికారి.

ఆ విషయంపై ఈరోజు కలెక్టరేట్ కలెక్టర్ వారిని కలిసి సమస్యను వివరించటానికి వెళ్లిన నేపథ్యంలో కలెక్టర్ వారు సీఎం ప్రోగ్రాం లో ఉండగా అధికారి డిఆర్ఓ నరసింహారావు వారిని కలిసి సమస్యను వివరించిన ప్రతిపక్ష,ప్రజాపక్ష,సామాజిక వేత,మెహర్ బాబా

ఈ సమస్యకు పరిష్కారం చూపించకపోతే సరైనటువంటి సమాధానం చెప్పకపోతే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వారి దృష్టికి తీసుకువెళ్తానని
ఈ సమస్యపై నిరాహార దీక్ష చేపడితేనే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందనుకుంటే విజయవాడ నుండి గడ్డపై చేస్తానని
ఈ సందర్భంగా సామాజికవేత్త మెహర్ బాబా తెలిపారు

త్వరలోనే తిరువూరులో నిరాహార దీక్ష విషయంపై అధికారులు దృష్టికి తీసుకువెళ్లి శాంతియుతంగా గాంధీతాతముతో నిరసన దీక్ష చేపడతానని తెలిపారు ఒకవేళ అధికారులు అడ్డుకుంటే విజయవాడ ధర్నా చౌక్ లో
ఈ దీక్షను చేపడతానని
ఈ సందర్భంగా ప్రతిపక్ష,ప్రజాపక్ష,సామాజిక వేత, మెహర్ బాబా తెలిపారు.

# అనధికారిక లైట్లపై ప్రత్యేక డ్రైవ్

**•కమిషనరేట్ వ్యాప్తంగా 2010 కేసులు నమోదు**
**•జవహర్ నగర్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో 150కుపైగా కేసులు**
**•చట్ట విరుద్ధ లైట్లు అమర్చిన వాహనాలపై ట్రాఫిక్ పోలీసుల కఠిన చర్యలు**

మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా
జవహర్ నగర్ మే 25

మల్కాజిగిరి కమిషనరేట్ వ్యాప్తంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో అనధికారిక లైట్లు, మిరుమిట్లు గొలిపే ఎల్ఈడి లైట్లు, అదనంగా అమర్చిన లైట్లు, రంగురంగుల లైట్లు అలాగే పోలీస్, అంబులెన్స్, ఫైర్ ఎమర్జెన్సీ సర్వీసులు మాత్రమే వినియోగించాల్సిన ఎరుపు-నీలం ఫ్లాష్ లైట్లు వాడుతున్న వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేశారు.
ఈ సందర్భంగా ఒక్క జవహర్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోనే 150కు పైగా కేసులు నమోదు కాగా, కమిషనరేట్ వ్యాప్తంగా మొత్తం 2010 కేసులు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు.
ప్రస్తుతం వాహనాల్లో అధునాతన హైబీమ్, లోబీమ్ లైటింగ్ సిస్టమ్స్ అందుబాటులో ఉన్నందున వాహనదారులు రహదారుల పరిస్థితులకు అనుగుణంగా లైట్లను వినియోగించాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. నేషనల్ హైవేలు, స్టేట్ హైవేలు, ఓఆర్ఆర్‌లపై మాత్రమే




హైబీమ్ లైట్లు వినియోగించాలని, పట్టణాలు, గ్రామాలు, డివైడర్ లేని రోడ్లపై లోబీమ్ లైట్లు మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. చిన్న రోడ్లపై హైబీమ్ లైట్లు వినియోగించడం వల్ల ఎదురుగా వచ్చే వాహనదారులకు దారి స్పష్టంగా కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. సాధారణ రోడ్లపై కూడా హైబీమ్ లైట్లు వాడితే చట్టపరమైన చర్యలు తీసుకుని సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.
భారతీయ చట్టాల ప్రకారం వాహన లైట్లలో మార్పులు చేయడం లేదా ప్రామాణికం కాని లైట్లు అమర్చడం నిషిద్ధమని అధికారులు తెలిపారు. కళ్ళు మిరుమిట్లు గొలిపే




ఎల్ ఈ డి లైట్లు, లైట్ బార్‌లు, ఆమోదం లేని రంగుల లేదా మినుకుమినుకుమనే లైట్లు సెంట్రల్ మోటార్ వెహికల్స్ రూల్స్ ( సి.ఎం.వి.ఆర్) మరియు మోటార్ వెహికల్స్ యాక్ట్ ( ఎం వి ఏ)కు విరుద్ధమని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి భారీ జరిమానాలు, వాహన స్వాధీనం, రిజిస్ట్రేషన్ రద్దు వంటి చర్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు.
అలాగే ఫ్లాషింగ్ లేదా రివాల్వింగ్ ఎరుపు, నీలం లైట్లు కేవలం పోలీస్, అంబులెన్స్, అగ్నిమాపక మరియు విపత్తు నిర్వహణ వాహనాలకు మాత్రమే అనుమతించబడినవని స్పష్టం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ హనుమకొండ లో" ఇష్క్ కే హస్తాక్షర్" కవిత శీర్షిక పేరు గల పుస్తకాన్ని ఆవిష్కరించిడం జరిగింది.



హనుమకొండ జిల్లా మే 25 న్యూస్

ఈ పుస్తకాన్ని ప్రముఖ కవి సినీ గీతా రచయిత మరియు ప్రభుత్వ ఉపాధ్యాయులు, తెలంగాణ ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత హిందీ భాషలో కవితలు గజల్స్ రచించి ముద్రించి పుస్తక ప్రపంచంలో ఈ రోజు ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ రాములు నాకు ప్రియమైన శిష్యులు వారు చిన్నప్పటినుండి పాటలు రాయడం కవితలు రాయడం జానపద రంగంలో మరియు సినిమా రంగంలోనూ
ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న టువంటి వారు. మీరు బహుభాషా కోవిదులు వీరికి తెలుగు హిందీ ఇంగ్లీష్ ఉర్దూ అరబ్బీ భాషలలో నిష్ణాతులు
తెలుగు సాహిత్యం తో పాటు హిందీ సాహిత్యంలో సాహిత్యం రాయడం కూడా చిన్నప్పటి నుంచి వారికి ఉన్న అలవాటు తెలంగాణ ఉద్యమంలో అనేక ఉద్యమ పాటలు అలాగే విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు నేర్పిస్తూ తన సృజనాత్మకత శైలిలో విద్యార్థులను తీర్చి దిద్దుతూ ప్రవృత్తిగా తన కలాన్ని బలంగా మార్చుకున్నాడు సాయిచ ప్రపంచంలో తనకు ఒక స్థానం దక్కే విధంగా అందరి ఆశీస్సులు లభించే విధంగా తనవినియమనే కలంతో విజయవనే మార్గం వైపు అడుగులేస్తూ అంచలంచలుగా ఎదుగుతున్న నా ప్రియమైన శిష్యుని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నాను ఇంకా రాబోయే రోజుల్లో అనేక రచనలు ఈ సమాజానికి అందించాలని కోరుకుంటున్నాను.



వీరు వృత్తి ప్రభుత్వ ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్ హిందీ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లష్కర్ బజార్ లో పనిచేస్తున్నారు రాములు వృత్తి తో పాటు ప్రవృత్తిలో తెలుగులో దేశభక్తి గీతాలు జానపద గీతాలు చైతన్య గీతాలు పుస్తక ఆవిష్కరణ జరిగినవి అదే క్రమంలో హిందీ భాషలో తొలి పుస్తకం తెలుగులో ప్రేమ సంతకం అనే శీర్షిక మీదుగా డాక్టర్ రియాజ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందని లునావత్ నరేందర్ నాయక్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం వడ్డేపల్లి కళాపిపాసకులు కళాభిమానులు కళాపోషకులు ఉపాధ్యాయ సంఘం నాయకులు కొనియాడారు అంతేకాదు రాములు విద్యార్థుల పట్ల మంచి మోటు వినడం నేర్చుకో విజయం అందుకో అని మా పాఠశాల విద్యార్థులకు కూడా అనేకసార్లు పిల్లల్ని మోటివేషన్ చేయడం కోసం బెస్ట్ మోటివేటర్ కూడా ఆయన మా స్కూల్ కి ఆహ్వానించుకోవడం జరిగింది. ఒకవైపు వృత్తి మరొకవైపు ప్రవృత్తి ఒకవైపు సమాజ శ్రేయస్సు అందరూ బాగుండాలి అందులో నేను ఉండాలని భావనతో నడిచే తత్వం గల వ్యక్తి రాములు వారు ఇలాంటి రచనలు ఇంకా చేయాలని రచన ప్రపంచంలో ఇంకా రాణించాలని కోరుకుంటున్నాను, సిహెచ్ అఖిల్దేరాయ్ ఈ పుస్తక నిర్మాత మరియు అంకం లింగమూర్తి నవలా రచయిత రెండుసార్లు నంది అవార్డు గ్రహీత ఈ పుస్తక ఆవిష్కరణలో పాలుపంచుకున్నారు

# 70 మంది చిన్నారులకు సైకిళ్లు పంపిణీ చేసిన జగ్గారెడ్డి

సంగారెడ్డి,మే 25,మన మహతి న్యూస్ :

జగ్గా రెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డిలో నిర్వహిస్తున్న సైకిళ్ల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. తాజాగా మరో 70 మంది చిన్నారులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ముఖ్యంగా 8 ఏళ్ల లోపు చిన్నారులకు ప్రత్యేకంగా సైకిళ్లు అందించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇప్పటివరకు సంగారెడ్డిలో సుమారు 400 మంది చిన్నారులకు సైకిళ్లు పంపిణీ చేసినట్లు జగ్గారెడ్డి తెలిపారు. తమ కార్యాలయంలో ఆధార్ జిరాక్స్ సమర్పించి పేర్లు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికీ విడతల వారీగా సైకిళ్లు అందజేస్తామని స్పష్టం చేశారు.





### మరో 156 మంది చిన్నారులకు టోకెన్లు

సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన, ఇప్పటికే పేర్లు నమోదు చేసుకున్న మరో 156 మంది చిన్నారులకు జగ్గారెడ్డి టోకెన్లు పంపిణీ చేశారు. వారికి వచ్చే ఆదివారం సైకిళ్లు అందజేస్తామని తెలిపారు.

### చిన్నారులతో సరదాగా గడిపిన జగ్గారెడ్డి

సైకిళ్ల పంపిణీ సందర్భంగా జగ్గారెడ్డి చిన్నారులతో ముచ్చటిస్తూ సరదాగా గడిపారు. చిన్నారులతో కరచాలనం చేస్తూ, హాయ్ చెబుతూ వారితో కలిసిపోయారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్ , పార్టీ సీనియర్ నాయకుడు కూనా సంతోష్ , సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట విజయవంతం చేయాలి జిల్లా.కలెక్టర్

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.

బడి మానేసిన ప్రతి చిన్నారి తిరిగి బడిలో చేరేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ ప్రియాంక సూచించారు. సోమవారం నారాయణపేట కలెక్టరేట్లో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజల భాగస్వామ్యంతో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రభుత్వ బడుల్లోని విద్యా సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం తదితర వివరాలను ప్రజలకు వివరించాలని ఆమె పేర్కొన్నారు.




# నారాయణపేట జిల్లా నేడు. 'డయల్ యువర్ ఎస్పీ' కార్యక్రమం

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.

'డయల్ యువర్ ఎస్పీ' కార్యక్రమం మంగళవారం నిర్వహించనున్నట్లు నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజలు 08506--6281182 నంబర్కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేయవచ్చని తెలిపారు. జిల్లావాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు.



# తెలంగాణ ఇరిగేషన్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల మధ్య కీలక సమావేశం

మన మహతి న్యూస్ ప్రతినిధి.



ఉమ్మడి మహబూబ్ నగర్ కు తాగు, సాగు నీటి సమస్య పరిష్కారం, ఉభయ రాష్ట్రాల మధ్య నీటి ఒప్పందాలకు సంబంధించిన సమావేశం సమావేశంలో పాల్గొన్న కర్ణాటక మైనర్ ఇరిగేషన్ మంత్రి బోస్ రాజ్, తెలంగాణ ఇరిగేషన్ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు ఌ క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే వంశీకృష్ణ,ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి, రాయచూరు ఎంపీ కుమార్ నాయక్, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, కర్ణాటక ఎమ్మెల్యే ప్రసన్న గౌడ, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, మేఘారెడ్డి, రాజేశ్ రెడ్డి, ఉభయ రాష్ట్రాల ఉన్నతాధికారులు.

